క్లుప్తంగా

పంగిడియ్యకు అబ్బయ్య చౌదరి నివాళులు



పంగిడియ్య పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి: అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త నార్లపాటి పంగిడియ్యకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నివాళులర్పించారు. పెదవేగి మండలం బాపిరాజుగూడెం గ్రామంలో నార్లపాటి పంగిడియ్య మరణించారు. పంగిడియ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అబ్బయ్యచౌదరి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉన్నామని భరోసా కల్పిస్తూ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అబ్బయ్యచౌదరి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మద్ది రావమ్మ సంబరాలు ప్రారంభం



అమ్మవారి సంబరాల్లో పాల్గొన్న భక్తులు

దెందులూరు: దెందులూరులో మద్దిరావమ్మ సంబరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఐదు వారాల పాటు ఈ సంబరాలు నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం బస్టాండ్ సెంటర్ పక్కన ఉన్న అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణాచారులు రెండు భాగాలుగా గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. అధిక సంఖ్యలో భక్తులు, యువత పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



రాట్నాలమ్మ సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

పెదవేగి: శ్రీరాట్నాలమ్మ సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో వేంచేసియున్న శ్రీరాట్నాలకుంట గ్రామంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీవ్రత పూజలను మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో చేశారు. దేవస్థాన ప్రధాన అర్చకులు శర్మ ఆధ్వర్యంలో పూజలు చేసిన మహిళలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


గౌరీ శంకర్ ఆలయంలో యాగం

దెందులూరు: పోతునూరు పంచాయతీ కొత్తూరు శివారులో ఉన్న శ్రీగౌరీ శంకర్ ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యాగం, విఘ్నేశ్వర పూజదాక్షధారణ నిర్వహించారు. ఆదివారం ఆలయంలో ఉదయం గౌరీ శంకర్ విఘ్నేశ్వర కుమారస్వామి ఆంజనేయ విగ్రహా వాయు ప్రతిష్ఠ నిర్వహిస్తామని కమిటీ సభ్యులు వివరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెదవేగి: మండలంలోని విజయరాయి సెక్షన్ జానంపేట సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనులు చేపట్టనున్నారు. ఈ పనుల నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న జానంపేట, జగన్నాథపురం, సింగవరం, ముత్తనవేడు, గ్రామాలకు ఈ నెల 16వ తేదీ శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని విద్యుత్ శాఖ ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

వ్యాయామ కళాశాలకు మొదటి బహుమతి



మంత్రి పార్థసారథి చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న అధ్యాపక విద్యార్థులు

దెందులూరు: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఏలూరు పేరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల అధ్యాపక విద్యార్థులకు మొదటి బహుమతి లభించడం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నతానియేలు అన్నారు. విజేతలను రాష్ట్ర మంత్రి పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఎస్పీ కె.ప్రతాప శివకిషోర్ అభినందించారు.

మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు
- త్యాగమూర్తులను స్మరించుకున్న వైనం



దెందులూరు: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్ సుమతి, సిబ్బంది



గణపవరం: పిప్పరలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఇందుకూరి



పెదవేగి: గగనంలో రెపరెపలాడిన భారీ మువన్నెల జెండా



ఉంగుటూరు: ఎంపీడీవో ఆఫీసు వద్ద జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే



పెదవేగి: భారీ జాతీయ జెండాను ఎగురవేసిన సుబ్బయ్య

దెందులూరు: దేశం కోసం ప్రాణాలు కుటుంబాలను త్యాగం చేసిన మహనీయులు చిరస్మరణీయమని వారి త్యాగాలు స్ఫూర్తిదాయకమని తహసీల్దార్ బి.సుమతి, సోమవరప్పాడు బీఈడీ కళాశాల కరస్పాండెంట్ వికార్ జనరల్ డాక్టర్ పి.బాల అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి సేవలు తెలియజేయకపోతే భవిష్యత్తులో త్యాగానికి దూర దృష్టికి అవకాశం ఉండదన్నారు. శుక్రవారం దెందులూరు మండలంలో కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఆర్.శివాజీ, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎం వడ్లపట్ల విజయకుమార్, హెచ్ఎం శ్రీదేవి, గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియేలు, పీహెచ్‌సీలో డాక్టర్ రాకేష్, రోజాలలిత జాతీయ జెండాలను ఎగురవేశారు. సచివాలయాల్లో సర్పంచులు తోట ఏస మ్మ, కోటి నాగమల్లేశ్వరి, సరిగే నాగరాజు, ఎలమర్తి రేవతి, పర్వతనేని శ్రావణి, ఎం.దుర్గా కుమారి, చిలకా వెంకట సుబ్బారావు, బోదుల స్వరూప్, ఇంటేటి మధులత జాతీయ జెండాలను ఎగురవేశారు.

త్యాగధనులను మరవొద్దు

ఉంగుటూరు: స్వాతంత్ర్య సాధనలో పనిచేసిన త్యాగధనులను మరవొద్దని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద, తన క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పూర్ణచంద్ర ప్రసాద్, మార్కెట్ కమిటీ ఆఫీసు వద్ద ఏఎంసీ చైర్మన్ సూరత్తుల జ్యోతి అయ్యప్ప జాతీయ జెండాలను ఎగుర వేశారు. పలు గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు బండారు సింధు, దిడ్ల అలకానంద, నర్సింహారావు తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వద్ద..

ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఆసుపత్రి డాక్టర్ ప్రసాదరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి బండారు సింధు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి బండారు జగదీష్, ఆసుపత్రి సహాయకురాలు కృష్ణకుమారి, యోగా ఇన్‌స్ట్రక్టర్ మంద జయలక్ష్మి, పంచకర్మ స్టాఫ్ మేల్ మంగన్న, ఫిమేల్ దుర్గ, అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

హక్కులతో పాటు బాధ్యతలూ నిర్వర్తించాలి

గణపవరం: స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు, ఆస్తులు, ఆప్తులను కోల్పోయిన అమరవీరుల ఆశయ సాధనకు మనమంతా కంకణబద్దులు కావాలని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు జాతిపిత మహాత్మా గాంధీ, ఇతర దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయపతాకాన్ని వాసుబాబు ఆవిష్కరించారు. వాడ వాడలా నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి, తహసీల్దార్ అప్పారావు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నిర్మల కుమారి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. పిప్పర శాఖా గ్రంథాలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఇందుకూరి రామకృష్ణంరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నడింపల్లి సోమరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు దండు రాము, సంకు సత్యకుమార్, కోడే కాశి, దేవారపు సోమలక్ష్మి, కామిల్ జమ, శెట్టి రాజా, కమ్మిలి భాస్కర్, సమయం వీరరాఘవులు, కాన్వెంట్ శ్రీను, వెల్లంకి నరేష్, కొట్టు నరేష్, కొండేటి వెంకటరత్నం, ఐఎస్ఎన్‌రాజు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

పెదవేగి: భోగాపురం జాతీయ రహదారి పక్కనే ఉన్న మన రాష్ట్రంలోనే అతి పెద్ద భారీ జాతీయ జెండాను సామాన్యులచే ఘనంగా ఎగురవేశారు. పెదవేగి మండలం భోగాపురం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా 79 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భీమవరం ప్రాంతానికి చెందిన ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికముక్కు సుబ్బయ్య చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్, బీజేపీ ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని లక్ష్మీకృష్ణ ప్రసాద్, నాయకులు పామర్తి రంగారావు, కడగంచి శ్రీనివాస్, బొత్స శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మువ్వెన్నల జెండా రెపరెపలు

భీమడోలు: మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వాడ వాడలా మువ్వెన్నలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ నాయకులు చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భీమడోలు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచులు పాము సునీతా మాన్‌సింగ్ జెండాను ఎగురవేశారు. ఏఎంసీ చైర్మన్ శేషపు శేషగిరి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఎంపీపీ ప్రాంగణంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ దేశనాయకుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. భీమడోలు కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ప్రియదర్శిని నూతక్కి జాతీయ జెండాను ఎగుర వేశారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ టాపర్లకు నగదు పురస్కారాలను అందించారు. కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, సర్పంచ్ షేక్ రహీమాబేగం తహసీల్దార్ బి.రమాదేవి, కరణం పెద్దిరాజు, ప్రత్తి మదన్, ప్రవీణ్‌కుమార్ పటేల్, మామిళ్లపల్లి కాశీబాబు, యర్రంశెట్టి ఏడుకొండలు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెదపాడులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెదపాడు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పెదపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.కృష్ణజ్యోతి, పెదపాడు పోలీసు స్టేషన్ వద్ద పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ ,పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ గూడపాటి శేషగిరి రావు చేతుల మీదుగా ప్రతిభా విద్యార్థులకు బహుమతులను అందించారు. వట్లూరు సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీరాణి జెండాను ఆవిష్కరించారు.



భీమడోలు: పంచాయతీ వద్ద జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న సర్పంచ్, ఏఎంసీ చైర్మన్ తదితరులు



భీమడోలు: కోర్టులో జెండా ఆవిష్కరణ చేసిన సివిల్ జడ్జి ప్రియదర్శిని నూతక్కి



ఉంగుటూరు: జాతీయ జెండాను ఎగురవేస్తున్న డాక్టర్ ప్రసాదరాజు, సర్పంచి బండారు సింధు



పెదపాడు: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం, ఏయూ ప్రొఫెసర్ శేషగిరిరావు

స్వాతంత్ర్య వేడుకలకు అధికారులు దూరం



జాతీయ జెండాను ఎగురవేయని మండల పశువైద్యశాల



తాళాలే తీయని మండల విద్యాశాఖ కార్యాలయం

దెందులూరు: దేశం కోసం ప్రాణాలను, కుటుంబాలను త్యాగం చేసిన మహనీయుల గురించి రెండు వాక్యాలు చెప్పటానికి కూడా కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఇష్టపడటం లేదు. ఆగస్టు 15 స్వాతంత్ర్యం వచ్చిన రోజున ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు అంబరాన్ని అంటేలా సంబరాలు నిర్వహించి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను గుర్తు చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశం. ఆదేశాలను ప్రభుత్వ ఉద్యోగులు తుంగలో తొక్కారు. జెండా పండుగ పర్వదినాన్ని జాలీగా భావించారు. దెందులూరులో పశు వైద్యశాల, ఎంఈఓ కార్యాలయం, మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం, ఇండియన్ బ్యాంక్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌తోపాటు మరికొన్ని కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేయలేదు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే మరికొన్ని కార్యాలయాలు సైతం ఆగస్టు 15 వేడుకకు దూరంగా ఉన్నాయి. కొన్ని కార్యాలయాలు తాళాలు కూడా తీయలేదు. ఇలాంటి వారికోసం ఆనాడు మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారా ఆ మహనీయుల ప్రాణత్యాగానికి ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చే విలువ గౌరవం ఇదేనా అని విమర్శలు వ్యక్తమవుతన్నాయి. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకోకపోతే దుష్ట సంప్రదాయానికి నాంది పలికిన వారవుతారని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

డాక్టర్ గుగ్గులోతు కృష్ణ మాస్టర్‌కు సత్కారం



ఉపాధ్యాయుడు గుగ్గులోతు కృష్ణను సత్కరిస్తున్న హెచ్ఎం, తదితరులు

పెదవేగి: విద్యారంగంలో సోషల్ సర్వీస్‌లో చేసిన సేవలకు గాను ఉపాధ్యాయుడు గగ్గులోతు కృష్ణను సత్కరించారు. పెదవేగి మండలం రామచంద్రపురం జిల్లా ఉన్నత పాఠశాల్లో మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న గుగ్గులోతు కృష్ణ విద్యారంగంలోనూ, సోషల్ సర్వీసెస్‌లోనూ విశేష సేవలందించారు. ఈ సేవలకుగాను ఆయన గత నెలలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రపురంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డాక్టర్ గుగులోతు కృష్ణను విద్యా కమిటీ చైర్మన్ బొప్పన దుర్గాప్రసాద్, విజయరాయి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు బొప్పన సుధ, సర్పంచ్ పెంటయ్య, నాయకులు సహదేవుడు, జమలయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. 150 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కలర్ పెన్సిళ్లు, స్కెచ్ పెన్నులు, పలకలు, ఎరేజర్లు, స్కేళ్లను, స్వీట్లను పంపిణీ చేశారు.

ఉచిత బస్ ప్రయాణానికి షరతులా?

భీమడోలు: ఉచిత బస్ ప్రయాణం పేరుతో చంద్రబాబు ప్రభుత్వం మరోసారి మహిళలను మోసం చేస్తుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్ విమర్శించారు. ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణించొచ్చని, దైవ దర్శనాలు చేసుకునేందుకు ఉచితంగా వెళ్లొచ్చని చెప్పి అమలు చేసే తరుణంలో హామీని తుంగలోకి తొక్కిందన్నారు. కేవలం ఐదు రకాల బస్సుల్లో మాత్రమే ప్రయాణించేందుకు అవకాశమిచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం నేతి బీరకాయలో నెయ్యి ఉన్న చందంగా ఉందని, మహిళలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలోని 187 బస్సులను మాత్రమే ప్రారంభించారని, నియోజకవర్గానికి ఒకటి మాత్రమే ఇవ్వడం వలన మహిళలకు ప్రయోజనం ఏముందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మహిళాగ్రహానికి కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుందన్నారు.

సార్వా పైరును ముంచెత్తిన వాన



కేశవరంలో చెరువును తలపిస్తున్న సార్వా వరిచేలు



పొలంలో నీరు ఇంజన్లతో బయటకు తోడుతున్న రైతులు

గణపవరం: బుధవారం రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి గణపవరం మండలంలోని పలు గ్రామాల్లో వరి చేలు నీటమునిగాయి. అన్ని పంట, మురుగు కాలువలన్నీ నిండుకుండల్లా ప్రవహిస్తున్నాయి. వారం రోజుల క్రితం వరకూ అరకొర నీటి ప్రవాహంతో వెలవెలబోయిన కాలువలు రెండు రోజులుగా వరద నీటితో గట్ల సరాసరి ప్రవహిస్తూ పంట పొలాలను ముంచెత్తుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పంట కాలువలు, మురుగు కాలువల్లో నీరు ఎగదన్ని వరి చేలల్లోకి విరుచుకుపడటంతో పంట పొలాలు నీటమునిగాయి. గణపవరం, కొత్తపల్లి, చినరామచంద్రపురం, కేశవరం, పిప్పర, మొయ్యేరు, కొందేపాడు తదితర గ్రామాల్లో వరిచేలల్లో భారీగా వరదనీరు చేరడంతో వరినాట్లు మొత్తం నీటమునిగిపోయాయి. కొన్ని చోట్ల వరి మొక్కల చివరలు మాత్రమ కనిపిస్తున్నాయి. గణపవరం, చినరామచంద్ర పురం ప్రాంతాలలో వరిపొలాలలో మోకాలి లోతు నీరు చేరడంతో వరినాట్లు మొత్తం నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. మండలంలో ఇప్పటి వరకూ 650 హెక్టార్ల విస్తీర్ణంలో వరినాట్లు నీట మునిగినట్లు అంచనా వేశారు. పంట, మురుగు కాలువలు నిండుగా ప్రవహిస్తుండటంతో ఏ క్షణాన తమ పొలాలపైకి విరుచుకుపడతాయోనని రైతులు కాలువ గట్ల వెంబడి పహారా కాస్తున్నారు. కాలువలు పొంగి ప్రవహిస్తుండటంతో పొలాల్లో చేరిన వర్షపు నీటిని బయటకు పోయే అవకాశం లేకపోవడంతో పలువురు రైతులు తమ పొలాల్లో నీటిని ఇంజన్లతో బయటకు తోడుకుంటున్నారు.